విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

సామాజిక సాధికార పేరుతో బస్సుయాత్రలా ?

విశాలాంధ్ర-అవనిగడ్డ : అధికార పార్టీ నేతలు సామాజిక సాధికార పేరుతో ఒక ప్రక్క బస్సుయాత్రలు చేస్తూ మరో పక్కన దళిత నేతలను పోలీసులకు గృహ నిర్భాందాలు చేస్తున్నారు. అవనిగడ్డలో గురువారం జరగనున్న సామాజిక సాధికార పేరుతో బస్సు యాత్ర నిర్వహిస్తుండగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాజీ జడ్పిటీసి కొల్లూరి వెంకటేశ్వరరావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మాలమహానాడు నేత దోవగోవర్ధన్‌ను సైతం గృహ నిర్బం పోలీసులు చేశారు. ఎస్.సి., ఎస్.టి , బి.సి లకు మేలు చేసేందుకే సామాజిక సాధికార బస్సు యాత్ర అంటూ ప్రగల్భాలు పలుకుతూ మళ్ళీ వారిని బయటకు రానివ్వకుండా అణచివేసే పనులను అధికార పార్టీ నేతలు చేస్తున్నారు. ఇదేనా సామాజిక సాధికార యాత్ర అంటే అని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారంలోని వచ్చిన రోజు నుండి వైసిపి నేతలు ఎంతో మంది నిరుపేద ఎస్.సి, బిసిలను హత్యలు చేయటమేనా సామాజిక సాధికార అని కొల్లూరి ప్రశ్నించారు. అవనిగడ్డ లో మంచి ఫ్లాట్స్ తమ సామాజికవర్గం వారికి ఎస్సీ, బీసీలకు మునిగిపోమే ప్లాట్లు ఇవ్వడమేనా అని కొల్లూరి మండిపడ్డారు. నియోజకవర్గంలో ఎస్.సి., బిసి సర్పంచ్‌లకు విలువ లేకుండా చేసి నిరంతరం వేధించడమేనా సామాజిక సాధికారత అని, బస్సు యాత్ర పేరుతో టిడిపి, జనసేన బ్యానర్లను తొలగించి వైసిపి బ్యానర్లు కట్టుకోవడమేనా అని సామాజిక సాధికారత అంటే అని దోవా ప్రశ్నించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14, 17 ఖోఖోఆటల విభాగంలో రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర కుమార్, బ్రోన్ తేజ్, 10వ తరగతి. జి అనిత 8వ తరగతి. దేవదానం 9వ తరగతి. సుప్రజ, యోగిత, 7వ తరగతి. వెంకటేశ్వరరావు 5వ తరగతి. విద్యార్థులు కాకినాడ, చిత్తూరు జిల్లాలలో జరుగు ఖోఖో ఆటల పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పీఎస్ సోమేశ్వరరావు, ఉపాధ్యాయులు పద్మావతి, అంబేద్కర్, సత్యనారాయణ, మురళీకృష్ణ, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మందపాలెంలో బాబు షూరిటీ.... భవిష్యత్ గ్యారంటీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలోని కాజ శివారు మండపాలెం దళితవాడలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి బాబుషూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ కన్వీనర్ వర్ల కుమార్ రాజా పాల్గొని అధికార పార్టీ నేతలు చంద్రబాబు నాయుడుపైకొనసాగిస్తున్న కక్షపూరిత చర్యలను తీవ్ర స్థాయిలో ఖండించారు అదే దశలో చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాసు, జిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర నియోజకవర్గ తెలుగు మహిళ కాకాని సుధారాణి,సీనియర్ నాయకులు తాతా నారాయణరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, మురారి కిషోర్, యార్లగడ్డ చందు, దేవినేని రమేష్, యార్లగడ్డ అరుణ్ కుమార్, కారుమూరి పుష్ప నాదం, కోకిలగడ్డ సుబ్బారావు, రాయవరం ఆంజనేయులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలలో విద్యాలయ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : ఆచార్యదేవోభవ అనే అంశం మీద శ్రీ సత్యసాయి సేవా సమితి నిర్వహించిన వ్యాసరచన పోటీలలో స్థానిక విద్యాలయ పాఠశాల విద్యార్థులు చిట్టోజి నీలిమదేవి (10 వతరగతి) ప్రథమ స్థానం, గుడివాడ హదస్సా (10వ తరగతి) రెండవ స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా గురువారం విద్యాలయ హైస్కూల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను విద్యాలయ స్కూల్ డైరెక్టర్‌లు బొప్పన వెంకట విజయభాస్కర్, బొప్పన శాంతి, స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

మెగా వెటర్నరీ క్యాంపు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రూరల్ బిళ్ళపాడు గ్రామంలో ఉప్పదృష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ గుడివాడ ప్రగతి సారధ్యంలో గురువారం మెగా వెటర్నరీ క్యాంపు నిర్వహించారు. గ్రామంలో ఉన్న పశువులకు పరీక్షలు నిర్వహించి, ప్రధానంగా నత్తల నివారణకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా విన్నర్ మిక్చర్ ప్యాకెట్లు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రగతి ఉపాధ్యక్షులు నల్లూరి శేషగిరిరావు, కార్యదర్శి అన్నే నవీన్, ప్రగతి జిల్లా నాయకులు ఉపద్రష్ట రాంబాబు, రామథేను వేణుబాబు, మహంకాళి వీరశేఖర్, కేశవరావు, కొండ కృష్ణ మారాజు, పశు వైద్యులు టి. వేణు, గోపాల మిత్ర రవి కుమార్, పశువైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర-గుడివాడ : ప్రతి నాయకుడు, కార్యకర్త రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలనీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బాబు షురిటీ భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం 1వ వార్డులోని 38,39,40 బూత్‌లలో నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ.. టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, ముఖ్యంగా అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఏ విధంగా ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే విధి విధానాలను తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ దింట్యాల రాంబాబు, బూత్ ఇంఛార్జ్ దాసు శ్యాంప్రసాద్, దొడ్డవరపు కిరణ్, పోలాసి ఉమా, రెడ్డి అప్పారావు, నల్లూరి రామకృష్ణ, ఎం.రమేష్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో రెండవజూనియర్ అసిస్టెంట్‌గా మనోజ్ఞ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ గ్రామపంచాయతీలోగల రెండవ జూనియర్ పోస్ట్ గురువారం భర్తీ చేశారు. కారుణ్య నియామకాల్లో భాగంగా సిహెచ్ మనోజ్ఞ (మచిలీపట్నం)ను జిల్లా పంచాయతీ అధికారి నియమించారు. పంచాయతీ గ్రేడ్‌వన్ కార్యదర్శి కళ్ళేపల్లి సోమేశ్వరరావుకు జాయినింగ్ రిపోర్ట్ చేశారు.

వరి కోతలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలో పాలడుగు అమర్ బాబు అనే రైతు తన 15 ఎకరాల పొలంలో రెండున్నర ఎకరాలు గురువారం వరి కోత మిషన్ తో కోసి దాన్యం కూడా బస్తాలలో నింపడం జరిగిందని అమర్ బాబు గురువారం తెలిపారు. తన పొలములో బీపీటి వరి రకం ఒక ఎకరాకు వచ్చి 30 బస్తాలు పంట దిగుబడి వచ్చినట్లు ఆయన అన్నారు. అలాగే మండలంలో వరి కోతలకు సమయం వచ్చినందున పనివారు అవసరమై ఉన్నదని రైతులు ఆలోచన చేస్తున్నారు. మండలంలోని తొలిగా వరి కోత కోయటం ఇదే మొదటిసారి అని పంట దిగుబడి కూడా లెక్కకు వచ్చినట్లు రైతులు వివరించారు.

సేవాతత్పురుడికి వైసీపీ కలంకం

విశాలాంధ్ర-అవనిగడ్డ : సేవాతత్పురుడు దివిసీమ గాంధీ దివంగత మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు కాంశ్య విగ్రహం వద్ద వైసిపి నేతలు తమ పార్టీ జెండాలను పెట్టి రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటున్నారని టిడిపి నేతలు మండిపడుతున్నారు. సామాజిక సాధికార బస్సుయాత్ర సందర్భంగా ఇటువంటి చర్యలకు పాల్పడటం వైసిపి ఆధిపత్యదోరణికి అద్దంపడుతుందని వెంటనే తొలగించి ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని ఆ పార్టీ నేతలు కోరుతున్నారు.

ఆక్రమణలకు గురవుతున్న చెరువు !

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో వ్యాపార కేంద్రమైన కూచిపూడి సెంటర్లో గల పసుమర్తి వారి ధర్మ చెరువు చుట్టూ ఆక్రమించుకుని వ్యాపారాలు, నివాసాలు కొనసాగిస్తున్న ఆక్రమణదారులకు గ్రామపంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. కాగా ప్రస్తుతం పసుమర్తి వారి చెరువులో బస్టాండ్, రైతు బజారు, చిలికానాంధ్ర సంజీవిని వైద్యశాల, తదితర నిర్మాణాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆ ధర్మ చెరువు చుట్టూ సుమారు అర్ధ దశాబ్ద కాలం కింద స్థలాలను ఆక్రమించుకొన్న ఆక్రమణదారులు వారం రోజుల్లోపుగా వారి వద్ద గల ఆధారాలతో గ్రామ పంచాయతీకి వచ్చి సమాధానాలు అందజేయాలని అలా కాని పక్షంలో వారం రోజుల తర్వాత హైకోర్టు ఆదేశాలను అనుసరించి గ్రామపంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి ఇస్లావత్ భవాని గత మూడు నాలుగు రోజుల నుంచి ఆక్రమణదారులకు సిబ్బంది ద్వారానోటీసులు జారీ చేయించారు. గ్రామపంచాయతీకి ఆక్రమణదారులకు ఈ మధ్య గత 15 సంవత్సరాల పైగా కాలం నుంచి న్యాయస్థానంలో దీనిపై వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఈ దశలో ఆంధ్రప్రదేశ్ అత్యున్నత న్యాయస్థానం తీసుకున్న నిర్ణయం సంచలనం రేకెత్తించింది. న్యాయస్థానంరోడ్లు, డ్రైనేజీ, కాలవలు, చెరువు కట్టలు,నీటి కుంటలు, బందుల దొడ్లు, రిజర్వాయర్లు ,పంచాయతీ స్థలాలులోఆక్రమణలు తొలగించాలంటూ ఆదేశాలు జారీ రి చేయటంతో దీనిపై నోటీసులు జారీ చేసినట్లు అధికారుల సమాచారం.!. హైకోర్టు కూచిపూడి పై దృష్టి సారించి ప్రత్యేకంగా ఆక్రమణదారులను తొలగించడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో అధికారులలో కూడా స్పందన పెరిగింది.ఈ ఆక్రమణంలో 46 మంది ఉన్నట్లు తెలిసింది. ఈ గ్రామానికిపెనుమూడి కాశీ విశ్వనాథం రెండు దశాబ్దాల క్రితం సర్పంచ్.గా ఉన్న సమయంలో వీటిని ఖాళీ చేయించి శ్రీ బాలా త్రిపుర సుందరి కాంప్లెక్స్ నిర్మించి ప్రస్తుతం ఉన్నవారికి అద్దెలకుఇచ్చి గ్రామపంచాయతీ ఆదాయం పెంచడానికివిశ్వ ప్రయత్నం చేసి విఫలమైనారు. అప్పట్లో వారందరూ (ఆక్రమణదారులు) కొంతమంది పెద్దలసూచనలు మేరకు న్యాయస్థానాలను ఆశ్రయించారు. అప్పటినుండి న్యాయస్థానంలో వాదనలు కొనసాగుతుండగా ఈ ఏడాది జులై మూడో వారంలో ఆక్రమణలు తొలగించడానికి చర్యలు చేపట్టాలంటూ జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులకు, మొవ్వ మండలతహసిల్దార్, మొవ్వఎండిఓ, గ్రామ పంచాయతీకి ఆదేశాలందాయి. స్థానికఅధికారులతర్జన భర్జనల అనంతరం అక్టోబర్ చివరి వారంలో ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేయడంకు శ్రీకారం చుట్టారు. దీనిపై అధికారులు, ఆక్రమణదారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే!!. కాగా మండలంలోని 21 గ్రామాలలో కూడా ఆక్రమణలు తొలగించడానికి చర్యలు చేపట్టాల్సిందిగా మండల పరిషత్ అధికారి సంబంధిత గ్రామ కార్యదర్శులను ఆదేశించినట్లు సమాచారం. దీనిపై కూచిపూడి గ్రామపంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి భవాని మాట్లాడుతూ నోటీసులు జారీ చేశామని, తదుపరి ఉన్నత స్థాయి అధికారుల సూచనల మేరకు తగు చర్యలు తీసుకోగలమని పేర్కొన్నారు.

అన్నీ అడంకులే....

విశాలాంధ్ర-అవనిగడ్డ : సామాజిక సాధికార యాత్ర పేరుతో ప్రధాన రహదారిలోనూ వైసిపి పార్టీ నేతలు వారి ఆదీనంలోనికి తీసుకుని మూసివేయడంతో వాహనదారులతో పాటు 108 లో ఉన్న రోగులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారు. అవనిగడ్డ బస్టాండ్ నుండి ఎం.ఆర్.ఓ కార్యాలయం వరకు అవనిగడ్డ, నాగాయలంక ప్రధాన రహదారి అడ్డంగా రాలీ వాహనాన్ని పెట్టి రాకపోకలను నిలిపి వేశారు. దీంతో వాహనదారులు, పాదచారులతో పాటు 108 వాహనం కూడా దారి మల్లాసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 108 సేవలంటే అత్యవసర సేవలను దృష్టిలో పెట్టుకుని ఏ వాహనం అయిన పక్కకి తప్పుకుని 108 వాహనానికి దారి ఇస్తారు. అటువంటి వాహనానికి కూడా దారి లేకుండా సామాజిక సాధికార యాత్ర పేరుతో అధికార పార్టీ నేతలు తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు.

దారిమళ్లిన 108

ఎర్రన్నాయుడు వర్ధంతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం ఎంపీ కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి కింజరపు ఎర్ర నాయుడు వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య), బచ్చుల సుబ్రమణ్యం (బోస్), కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ తదితర ముఖ్య నాయకులందరూ పాల్గొని ఎర్ర నాయుడు చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయనకి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బుల్లయ్య మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవలు చేశారని బీసీల అభ్యున్నతిలో ముఖ్యపాత్ర పోషించారని, అలాగే కొనకళ్ళ కుటుంబానికి ఎర్ర నాయుడు కి మధ్య ఉన్న అనుబంధాన్ని నెమరు వేశారు. ఈ కార్యక్రమంలో లంకె నారాయణ ప్రసాద్ జంపన్న శ్రీనివాసరావు, కాగిత గోపాలరావుఅక్కు మహంతి రాజా, గోకుల శివ, రాళ్ల కొట్టు రాము,రాఘవేంద్రరావుతదితర ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

ప్రజల మనిషి ఎర్రన్నాయుడు : రావి

విశాలాంధ్ర-గుడివాడ : బడుగు వర్గాల ఉన్నతికి ఎనలేని కృషిచేసిన ఎర్రంనాయుడు, ప్రజల మనిషి అని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు అన్నారు. గురువారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరపు ఎర్రన్నాయుడు 11వ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి రావి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ నిబద్ధతగల రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం ఎర్రం నాయుడని, నేటితరం రాజకీయ నాయకులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, పలువురు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి ఎర్రంనాయుడు - వెనిగండ్ల

మహా నాయకుడు కింజరపు ఎర్రంనాయుడు 11 వర్ధంతి పురస్కరించుకొని గురువారం స్థానిక నీలామహల్ రోడ్డు లోని ఆయన విగ్రహానికి గుడివాడ తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం ఎర్రంనాయుడు, ఆయన కుటుంబం పాటుపడిందన్నారు. రాష్ట్ర రాజకీయాల్లోనే మహోన్నత వ్యక్తిగా వెలుగొందిన ఎర్రంనాయుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఎర్రంనాయుడు ఆశయాల సాధన కోసం మనమంతా కలసికట్టుగా కృషీ చేయాలని వెనిగండ్ల పిలుపునిచ్చారు. అనంతరం ఎర్రంనాయుడు వర్ధంతి సందర్భంగా వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం ప్రకటించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : నాగాయలంక, కోడూరు మండలాల్లో పంట వేయని బలహీన వర్గాల రైతులకు సామాజిక సాధికార సభలో నష్ట పరిహారం ప్రకటించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం మండలి తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 4 1/2 సంవత్సరాలుగా పంట వేయకుండా నష్టపోతున్న నాగాయలంక, కోడూరు మండలాలకు చెందిన బలహీన వర్గాల రైతులకు గురువారం జరిగే సామాజిక సాధికార సభలో వైసిపి ప్రభుత్వం నష్ట పరిహారం ప్రకటించాలని మండలి అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో నాగాయలంక, కోడూరు మండలాల్లో పలువురు బలహీన వర్గాల రైతులు సాగునీరు అందక పంట వేయని 4 వేల ఎకరాలకు నష్ట పరిహారం ఇవ్వకుండా వైసిపి సామాజిక సాధికార యాత్ర చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని చివరి భూములు సాగుచేసేది బిసిలు మాత్రమే అని వారికి సాగు నీరు అందించకుండా వైసిపి ప్రభుత్వం అష్టకష్టాల పాలుచేసిందన్నారు. ఇటివల గుల్లలమోద వెలితే 300 ఎకరాల్లో నాట్లు వేయకుండా వదిలివేశామని అక్కడ అగ్నికులక్షత్రియులు వాపోయారని, కోడూరు మండలంలో 4 సంవత్సరాలుగా పంట వేయని 4 వేల ఎకరాల్లో రైతుల్లో మత్స్యకారులు, యాదవులు, గౌడ సామాజిక వర్గాలకు చెందిన, సన్న చిన్నకారు రైతులు ఉన్నారని, ఇప్పటికైనా వారికి నష్టపరిహారం చెల్లించి సామాజిక సాధికారత గురించి మాట్లాడాలని మండలి అన్నారు. బిసిలు, దళితుల పట్ల ప్రభుత్వానికి ఏ మాత్రం అయిన చిత్తశుద్ధి ఉంటే అవనిగడ్డ సభలో వారికి నష్ట పరిహారం ఇస్తామని ప్రకటించాలని మండలి సవాల్ చేశారు. పాదాలవారిపాలెంలో గౌడ సామాజిక వర్గ మహిళలు తమ గ్రామానికి త్రాగునీరు అందక పడుతున్న కష్టాలను ఇటివల ఆ గ్రామానికి వెళ్ళిన తన వద్ద చెప్పుకుని వాపోయారని వారికి త్రాగునీటి సౌకర్యం కల్పించి సామాజిక సాధికారత గురించి మాట్లాడితే బాగుంటుందని బుద్ధప్రసాద్ హితవు పలికారు. మోపిదేవి మండలంలో దళిత కౌలు రైతులు ధాన్యం అమ్ముకోవ దానికి పడిన కష్టాలు అన్నీఇన్నీ కావని, వర్షాలు పడి ధాన్యం, మొక్కజోన్న తడిచి పోతే వారి పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఇంకా ఆ ప్రజలు మర్చిపోలేదని గుర్తుచేశారు. తీర ప్రాంత గ్రామాలన్నీ సాగునీరు, త్రాగునీరు సమస్యలతో సతమతమవుతుంటే పట్టించుకోకుండా నా బిసిలు, నా ఎస్.సి లు, నా ఎస్.టి లు, నా మైనారిటీలు ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తే సరిపోతుందా అని మండలి విమర్శించారు. కె కొత్తపాలెం గ్రామంలో ఎస్.టి మహిళపై దాష్టికానికి పాల్పడితే పార్టీ పరంగా చర్యలు తీసుకోకుండా వారికి బెయిల్ వచ్చేలా సహకరించారన్నారు. వైసిపి పార్టీకి చెందిన ఎస్.సి., బి.సి., ఎస్.టి నేతలు బాధితులను ఎందుకు పరామర్శించలేకపోయారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు, పెత్తందారులకు మధ్య వార్ అని మాట్లాడుతుంటారుకానీ ఎస్.టి మహిళపై దాడి విషయంలో వైసిపి పెత్తందారుల పక్షాన నిలిచిందా లేక పేదల పక్షాన నిలిచిందా అని మండలి ప్రశ్నించారు. బిసిలను నిర్లక్ష్యం చేస్తూ దళితులపై దాడులకు పాల్పడేవారిని సమర్ధించే వైసిపికి సామాజిక సాధికారత గురించి మాట్లాడే అర్హత ఉందా అని ఆత్మవిమర్శణ చేసుకోవాలని మండలి అన్నారు.

సామాజిక సాధికార యాత్ర పేరుతో అడ్డంకులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : అధికార పార్టీ నిర్వహిస్తున్న సామాజిక సాధికార యాత్ర పేరుతో అందరికి అన్నీ అడ్డంకులగానే ఉన్నాయి. అవనిగడ్డలో పార్టీ సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ డిగ్రి కళాశాలలో కానీ 5 వ వార్డులోని సంతమార్కెట్‌లో కానీ ఏర్పాటు చేసుకుని సమావేశాలు నిర్వహించ వారు ఆ రెండు ప్రాంతాల్లో ప్రజలు భారీగా వస్తేనే ఆ యా కార్యక్రమాలు సక్సస్ అయినట్లుగా ఉండేవి. రానూరానూ పార్టీల వారు ప్రధాన రహదారిపై సభలు, సమావేశాలు నిర్వహించి తొడలు సరస్సుకోవడం పరిపాటిగా మారింది. దింతో ఈ సభలు, సమావేశాలు నిర్వహించే సమయంలో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. అధికార పార్టీ గురువారం నిర్వహించనున్న సామాజిక సాధికార యాత్ర అవనిగడ్డ, నాగాయలంక ప్రధాన రహదారిని మూసివేసి నిర్వాహణకు ఏర్పాట్లు భారీ స్థాయిలో చేయడంతో అత్యవసర సేవలైన 108 వంటి వాహనాలను సైతం దారిమళ్లించారు. సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్నట్లు మైక్ ప్రచారం చేసినప్పటికి 5 గంటల సమయం వరకు ఆశించిన స్థాయిలో వైసిపి నేతలు రాలేదు. దినితో కుర్చీలు అన్నీ ఖాళీగా దర్శనం ఇస్తున్నాయి.

ఏ.కె.టి.పి. బాలికోన్నత పాఠశాల క్రీడాకారుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్రస్థాయిలో జరగనున్న స్కూల్ గేమ్స్ నందు కృష్ణా జిల్లా తరపున అండర్ 17 విభాగంలో ఏ.దేవి (ఖో-ఖో), అండర్ 14 విభాగంలో ఎం.శశిశ్రీ (బాస్కెట్ బాల్), అండర్ 14 విభాగంలో ఎల్.లక్ష్మీ ధనుశ్రీ (కరాటే) ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులను, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు కె.అనురాధను ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు ఝాన్సీలక్ష్మీ, ఖో-ఖో క్లబ్ అధ్యక్షులు పి.శివపావని అభినందించారు.

జగనన్న పాలనలో గడపగడపకు మేలు

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్రంలో గడపగడపకు మంచి చేసిన ఏకైక సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలంలోని మొవ్వ పాలెంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్నినిర్వహించారు. సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో 90 శాతం మందికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి చేశారని వివరించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా జగన్మోహన్ రెడ్డి హయాంలోప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏదోకరూపంలో అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎండిఓ జి సుధా ప్రవీణ్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,అధికార పార్టీ మండలఅధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, ఎంపీటీసీ సమ్మెట ఆంజనేయులు, నాయకులు వేములమడ సీతారామయ్య, చలమలశెట్టి శివ నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు చలమలశెట్టి బ్రహ్మయ్య, మంద శ్రీనివాసరెడ్డి, మండవ రత్నగిరి రావు,పంచాయతీ కార్యదర్శి కే సోమేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

విజయవాడలో అపోలో షుగర్ క్లినిక్

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్) : షుగరులో అత్యాధునిక వైద్య సేవలు అందించటమే లక్ష్యంగా అపోలో షుగర్ క్లినిక్ ప్రారంభించామని సీనియర్ డయాబెటీస్ కేర్ ఫిజీషియన్, అపోలో షుగర్ క్లినిక్, విజయవాడ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ సరిత కాకాని తెలిపారు. ఈ నెల 14వ తేదీన వరల్డ్ డయాబెటీస్ డే నుండి పూర్తి స్థాయిలో ఓపి సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. వరల్డ్ డయాబెటీస్ డే సందర్భంగా ఉచిత షుగరు పరీక్షలు , కంటి పరీక్ష మరియు డైట్ కౌన్సిలింగ్ చేయబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ, బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్చార్జ్ పాతూరి నాగభూషణం, ప్రముఖ వైద్యులు హాజరయ్యారు.

వ్యవసాయానికి 9 గంటల విద్యుత్

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా ఇస్తున్నామని విద్యుత్ డివైఇఇ ఎన్ సుబ్రహ్మణ్యం గురువారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాభావ పరిస్థితుల వలన ఎప్పుడైన అధిక లోడు వలన అంతరాయం ఏర్పడితే తప్ప వ్యవసాయానికి ఉదయం గం|| 8.30 నిమిషాల నుండి సాయంత్రం గం|| 5.30 నిమిషాల వరకు 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకే కృషి చేస్తున్నామన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు పులిగడ్డ గురుకుల విద్యార్థులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పులిగడ్డ గురుకుల విద్యార్థులు ఎంపిక అయ్యారు. స్కూల్ గేమ్స్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నవంబర్ 1 వ తేది గుడివాడలో ఎన్.టి.ఆర్ స్టేడియంలో జరిగిన ఎంపికలలో స్కూల్ నుండి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు గురువారం విలేకరులకు తెలిపారు. అండర్ 14 బాయ్స్ జూనియర్స్‌లో రన్నింగ్‌లో 100, 200 మీటర్లలో ఆర్ వరుణ్, 400,600 మీటర్లలో బి ఎలీషాలు ప్రథమ స్థానంలో లాంగ్ జంప్‌లో ఎస్ బాలు, హార్డిల్స్‌లో పి భువనేశ్వర్ ప్రథమ స్థానం, 100 మీటర్ల పరుగులో జి మోహన్ సంజయ్ ద్వితియ స్థానంలో ఎంపిక అయ్యారు. అండర్ 17 బాయ్స్‌లో 3 కి.మీ|| రన్ భార్గవ్ ప్రకాష్ వర్మ ప్రథమస్థానం, ట్రిపుల్ జంప్ కె నవనీత్ ప్రథమస్థానం, హైజంప్‌లో ఎన్ అక్షయ్ ప్రథమస్థానం, 5 కి.మీ వాక్ కె దినేష్ ద్వితియ స్థానం, ఎస్ భార్గవ్ తృతీయ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ కుటుంబం ప్రత్యేకంగా అభినందించారు.

బీసీలపై జగన్ రెడ్డి కుట్ర రాజకీయాలు : బొడ్డు

విశాలాంధ్ర-పెడన : బీసీలపై జగన్ రెడ్డి కుట్ర రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆయన నివాస గృహంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాసిరకం మద్యం విక్రయిస్తూ మద్యం టెండర్లలో అక్రమాలు జరగాయంటూ చంద్రబాబుపై కేసు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. రూపాయి అవినీతిని నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. అక్రమ కేసులు పెట్టడం నిందలు వేయడం తప్ప నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఒక్క అవినీతి నిరూపించావా అని ప్రశ్నించారు. నాలుగున్నర సంవత్సరాల జగన్ పరిపాలనలో కల్తీ మద్యం ద్వారా 24 వేల కోట్లు దిగమింగి చంద్రబాబుపై నిందలు వేస్తూ మద్యం దోపిడిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాన్ని జగన్ చేస్తున్నారని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాలు అణిచివేయటమే లక్ష్యంగా బీసీ నేత అయిన కొల్లు రవీంద్రను అక్రమ కేసుల్లో ఇరికించారని వేణుగోపాలరావు అన్నారు. అధికారంలో కి వస్తే మద్య నిషేధం చేస్తానని చెప్పి, కల్తీ మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ సామాన్యుల ఆరోగ్యాన్ని గుల్ల చేస్తున్నటువంటి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలు పూర్తిగా అమలు చేస్తున్నానని చెప్పడం శోచనీయమని అన్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని కుతంత్రాలకు పాల్పడిన తెలుగుదేశం పార్టీ పోరాటాన్ని ఎవరు అడ్డుకోలేరనే విషయాన్ని , గుర్తుంచుకోవాలని వేణుగోపాలరావు హెచ్చరించారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

పన్నులు వసూళ్లపై ఉన్న శ్రద్ధ-పాలనపై లేకపోవడం దురదృష్టం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : పన్నులు వసూలపై ఉన్న శ్రద్ధ పాలనపై లేకపోవటం దురదృష్టకరమని సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ అన్నారు, గురువారం విజయవాడ 45వ డివిజన్ జోజీనగర్ లో గత మూడు రోజులగా మంచినీళ్లు రాక స్థానిక ప్రజల తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. మంచినీరు అందించాలని తెలియజేస్తూ మహిళలు ఖాళీ బిందెలతో జోజినగర్ లో నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా దుర్గాంబ మాట్లాడుతూ ఈ విషయం అధికారులకు తెలియజేసినప్పటికీ కంటి తుడుపు చర్యగా ఒక రోజు ట్యాంకర్ తో నీరు పంపించారని, అవి చాలక ప్రజలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. కనీసం స్థానిక కానరాని కార్పొరేటర్ ప్రజా సమస్యలను విస్మరించడం దారుణం అన్నారు, వెంటనే మంచినీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను దుర్గాంబ డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, డివిజన్ పార్టీ సహాయ కార్యదర్శి అంజూరి సూరిబాబు, స్థానిక నాయకులు కొత్తపల్లి పిచ్చయ్య, ఆర్. సుబ్బారెడ్డి,డి.రాంబాబు,రత్తమ్మ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

స్మార్ట్ బోధనతో మెరుగైన నైపుణ్యాలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మేళవింపుతో రూపొందించిన స్మార్ట్ డిజిటల్ బోధనతో ఐటీఐ విద్యార్థులకు మరింత మెరుగైన శిక్షణ నైపుణ్యాలు సొంతమవుతాయని రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ డైరెక్టర్ బీ.నవ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో వీగార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.7.24 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసిన స్మార్ట్ తరగతి గదిని రాష్ట్ర ఉపాధి కల్పన శిక్షణ డైరెక్టర్ నవ్య, కనెక్ట్ టు ఆంధ్ర సీఈవో కోట్ల శివశంకరరావు, వీగార్డ్ ప్రతినిధులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ ట్రేడ్లకు సంబంధించి ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ప్రభుత్వం మారుతున్న కాలానికి అనుగుణంగా మెరుగైన శిక్షణ నైపుణ్యాలు అందిస్తుందన్నారు. విద్యార్థులు మరింత మెరుగైన నైపుణ్యాలను సొంతం చేసుకునేందుకు స్మార్ట్ తరగతి గది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజానంతో మేళవించిన ఈ డిజిటల్ తరగతి గదిలో విజువల్ ఎఫెక్ట్ ద్వారా అందించే పాఠ్యాంశాలు విద్యార్థులు కాన్సెప్టులపై పట్టు సాధించేందుకు, ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని సమపార్జించుకునేందుకు దోహదం చేస్తుందన్నారు. ఈ తరగతిగదిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందించేందుకు స్మార్ట్ తరగతిగదిని సమకూర్చిన వీగార్డ్ సంస్థకు ప్రభుత్వం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. వీగార్డ్ స్ఫూర్తితో విద్యారంగ అభివృద్ధికి వివిధ సంస్థలు ముందుకు రావాలని కోరారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఐటీఐల్లో స్మార్ట్ తరగతిగదుల ఏర్పాటుకు కృషి కనెక్ట్ టు ఆంధ్ర సీఈవో శివశంకరరావు వీగార్డ్ సంస్థ సహకారంతో విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐలో ఏర్పాటు చేసిన స్మార్ట్ తరగతి గదిని ప్రామాణికంగా తీసుకొని రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఐటీఐల్లో దశల వారీగా స్మార్ట్ తరగతిగదుల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కనెక్ట్ టు ఆంధ్ర సీఈవో కోట్ల శివశంకరరావు వెల్లడించారు. మొత్తం 83 ఐటీఐల్లోనూ స్మార్ట్‌గా విద్యార్థులు నైపుణ్యాలు సంపాదించేందుకు ప్రణాళికలను రూపొందించనున్నట్లు తెలిపారు. ఐటీఐల్లోని పేద విద్యార్థులకు మెరుగైన నైపుణ్యాలు అందించి భవిష్యత్ కెరీర్ పరంగా ఉన్నత అవకాశాలు పొందేందుకు దోహదం చేస్తాయని వివరించారు. స్మార్ట్ తరగతి గది ఏర్పాటులో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు సీఈవో శివశంకరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీ-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డీజీఎం పీకే.రాజేష్, మార్కెటింగ్ సీనియర్ అధికారి డీ.రాజ్‌శేఖర్, ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఏడీ జీ.మునివెంకట నారాయణ, జేడీ జీ.బాలసుబ్రహ్మణ్యం, ఐటీఐ ప్రిన్సిపల్ ఎం.కనకారావు పాల్గొన్నారు.

దిగ్విజయంగా దసరా ఉత్సవాలు

చైర్మన్ కర్నాటి రాంబాబు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై అక్టోబర్ 15వ తేదీ నుండి 23వ తేదీ వరకూ జరిగిన 2023దసరా శరన్నవ రాత్రి మహోత్సవాలను అన్ని శాఖల సహకారంతో దిగ్విజయంగా నిర్వహించినట్లు దుర్గగుడి ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామారావు, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. దుర్గగుడి మహామండపం ఆరవ అంతస్తులో గురువారం దసరా ఉ త్సవాల నిర్వహణపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఓ కె.ఎస్ రామారావు మాట్లాడుతూ దసరా మహోత్సవములు -2023 అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. అతితక్కువ సమయంలో ఇఓగా ఇక్కడకు రావడం జరిగిందని, అయినప్పటికీ దసరా మహోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించిన అన్ని శాఖల వారికి పది అలంకరణతో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చిందన్నారు. క్యూ లైన్ల ద్వారా అందరూ దుర్గమ్మను దర్శించుకుని తరించారన్నారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు మాట్లాడుతూ దసరా ఉత్సవాలను రెవెన్యూ సిబ్బంది, ఎలక్ట్రికల్, వైద్య సిబ్బంది.

నగరపాలక సంస్థ తదితరుల సహకారంతో విజయవంతం చేశామన్నారు. గత సవంత్సరం కంటే ఈ సంవత్సరం అమ్మవారి దర్శనానికి భారీ సంఖ్యలో భక్త జనం దర్శించుకున్నట్లు చెప్పారు. అనంతరం కార్తీకమాసం సందర్భంగా దేవస్థానం నందు జరుగు కార్యక్రమాలు, గాజుల అలంకరణ ఉత్సవం, భవానీ... దీక్షా వివరాలు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ట్రస్ట్ బోర్డు సభ్యులు చింతా సింహాచలం, ఐచ్చు మాధవీ కృష్ణ, కేసరి నాగమణి, సహాయ కార్యనిర్వాహణాధికారులు పి. చంద్రశేఖర్, సుధారాణి, ఎస్. రమేష్, బి వెంకట రెడ్డి, జంగం శ్రీనివాసులు, వైదిక కమిటీ సభ్యులు శంకర శాండిల్యా పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలి : ఉదయభాను

విశాలాంధ్ర-వత్సవాయి : గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గొలుసు రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పాల్గొని అన్ని శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యుల నుండి కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం,సైడ్ కాలువల నిర్మాణం,జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం,తదితర అంశాలను సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సభ్యులు తెలిపిన విధంగా గ్రామాలలో విద్యుత్తు సరఫరా అంతరాయం లేకుండా చూడాలని కావాల్సిన చోట కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని అధికారులకు గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చూడాలని అదేవిధంగా జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలతో పూర్తిచేసేలా అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మూడు కోట్ల అరవై లక్షలు రూపాయలతో వత్సవాయి గ్రామం నందు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీటి అందించడం జరుగుతుందన్నారు. 60 శాతం పనులు పూర్తయ్యాయని మిగతా పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రతి ఇంటికి మంచినీటిని అందిస్తారని నూతనంగా నియమితులైన ఆర్డిఓ పి సాయిబాబుకు సన్మానించారు మక్కపేటకన్నెవీడుపోలంపల్లి ఇందుకుపల్లి, గోపినేనిపాలెం గ్రామాలలో కూడా జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలో ఈ పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సీతమ్మ, జడ్పిటిసి యేసుపోగు దేవమణి వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లుతాసిల్దారు వైకుంఠరావుఎవో బి రాజు వివిధ గ్రామాల సర్పంచులు సొసైటీ అధ్యక్షులు నాయకులువివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

వరిగడ్డి వాము దగ్ధం

విశాలాంధ్ర-వీరులపాడు : మండలం లోని కొణతాలపల్లి గ్రామానికి చెందిన గాదెల లక్ష్మీనారాయణ కు చెందిన వరి గడ్డి వాము గురువారం సాయంత్రం దగ్ధం అయినది. దీని విలువ 1,50,000 రూపాయల విలువ ఉంటుందని రైతు ఆవేదన చెందుతున్నాడు. ఈ ప్రమాదం ఈ విధంగా జరిగిందో వివరాలు తెలియాల్సి ఉంది.

గ్రంథాలయ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుతో డిసెంబరు మొదటి వారం నుంచి ప్రారంభమయ్యే గ్రంథాలయశాస్త్ర సర్టిఫికేట్ కోర్సు శిక్షణ తరగతులలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాతూరి నాగభూషణం గ్రంథాలయ శిక్షణాలయం ప్రిన్సిపల్ డాక్టర్ రావి శారద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు నిండి ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణులైన వారు అర్హులని, శిక్షణా కాలం 5 నెలలు ఉంటుందన్నారు. పాఠాలను ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో బోధిస్తారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 0866-2472313/ 9290670 671 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మిరపలో సమగ్ర సస్యరక్షణ..

విశాలాంధ్ర-గంపలగూడెం : మిరపలో సమగ్ర సస్యరక్షణ మరియు నాణ్యత ప్రమాణాలు పెంపు అనే అంశముపై రైతులకు శిక్షణ కార్యక్రమం పెనుగోలను గ్రామములోని రైతు భరోసా కేంద్రం నందు నిర్వహించడం అయినది. భారత సుగంధద్రవ్యాల సంస్థ ప్రాంతీయ కార్యాలయం గుంటూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు గుంటూరు జిల్లా లాం ఫామ్ ఉద్యాన పరిశోధన స్థానం నుంచి ప్రధాన శాస్త్రవేత్త కే. శిరీష ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిరప రైతులు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ పద్ధతులపై రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం మిరప రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు అయినటువంటి బొబ్బర, వేరు కుళ్ళు, ఎండు తెగులు తదితర సమస్యలపై రైతులకు విలువైన సూచనలను చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి సంఘపు లలిత గారు, జిల్లా ఉద్యాన అధికారి శ్రీ పి. బాలాజీ కుమార్ గారు తిరువూరు డివిజన్ ఏడిఏ శ్రీ కెనడి గారు స్పైసెస్ బోర్డ్ ఫీల్డ్ ఆఫీసర్ గురు ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి బి సాయి శ్రీ ఉద్యాన అధికారి సో హేల్ అహ్మద్, వి.ఏ.ఏ లు విజయ్, స్పందన, రైతులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-కంచికచర్ల: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ మలక్ బషీర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి జనాభా ప్రాతిపదికన అభివృద్ధి నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి కుల, మత, రాజకీయ పార్టీల భేదాలు లేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. అదేవిధంగా గ్రామాల్లో మిగిలి ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేస్తామన్నారు. గ్రామాల్లో చేయాల్సిన పనులపై వాటికి అవసరమైన నిధులపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని అధికారులు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జుజ్జూరు రోడ్డును బాగు చేయాలని కోరగా త్వరలో గ్రాండ్ వస్తుందని సిమెంట్ రోడ్డు వేస్తామని అన్నారు. గణాత్కూరు కొత్తపేట గ్రామాలకు పేదల ఇళ్ల స్థలాలకై గత వాడి సమావేశంలో అడిగానని దానిని పట్టించుకోవడంలేదని ఎంపరాల వెంకటేశ్వర రావు అడగగా అక్కడ స్థలాలు లేవని కొనుగోలు చేసేందుకు త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారి త్వరలో వేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బండి మల్లికార్జునరావు, వెలగలేటి మాధవి, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, ఎంపీడీవో శిల్ప, సర్పంచ్ వేల్పుల సునీత, ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, సీఐ నాగేంద్ర కుమార్, అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై గళమెత్తిన ఎర్రన్న

విశాలాంధ్ర-విజయవాడ : ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా ఎదిగి ప్రజా సమస్యలపై పార్లమెంటు స్థాయిలో తన గళాన్ని ఎర్రన్నాయుడు బలంగా వినిపించారని టీడీపీ నేతలు అన్నారు. తెలుగుదేశం దివంగత నేత కింజరపు ఎర్రం నాయుడు 11వ వర్ధంతి సందర్భంగా విజయవాడ పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా తెలుగు ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు. మచ్చలేని నాయకుడిగా ప్రజ్వలించే ఆయన గళంలో నిజాయితీ తొణికిసలాడుతుందన్నారు. ఎర్రన్న ప్రజల మనసుల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని వారు కొనియాడారు. మైనారిటీ నాయకులు ఎం ఎస్ బేగ్, మాజీ డెప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణా రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు లింగమనేని శివరాం ప్రసాద్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరసపోగు రాజేష్, కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ, అద్దేపల్లి శివ, మాజీ కార్పొరేటర్ ఎదుపాటి రామయ్య, ప్రొఫెషనల్ వింగ్ కార్యదర్శి వసీం అక్రం, యంద్రాతి మాధవి కిరణ్ టీం తదితరులు పాల్గొన్నారు.

మునేరు స్కీం ప్రారంభం

విశాలాంధ్ర-నందిగామ: మున్సిపల్ సాధారణ నిధులు రూ.30 లక్షల అంచనా వ్యయంతో కొత్త మునేరు స్కీం పునరుద్ధరణ పనులు పూర్తి చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు బుధవారం స్కీము ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రత్యేక దృష్టి పెట్టి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త మునేరు పునరుద్ధరణ పనులు చేపట్టామన్నారు.గతంలో చిన్నపాటి వరదలు వచ్చిన నీటి ప్రవాహానికి బోర్లు, పైపులైన్లు, మోటార్ల కరెంటు లైన్లు కొట్టుకుపోయేవి గత అనుభవాలను ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వరదలు వచ్చిన పైపులైన్లు, మోటార్ల కరెంటు లైన్లు కొట్టుకుపోకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసాం కొత్త మునేరు స్కీం పునరుద్ధరణలో భాగంగా అదనంగా మూడు బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక కంటైనర్, ట్రాన్స్ ఫార్మర్, పంపింగ్ లైన్ సిస్టం సుమారు 5 కిలోమీటర్ల మేర పైపులైను ఏర్పాటు చేశాం నందిగామ పట్టణంలో కొత్త మునేరు స్కీం ద్వారా సుమారు 12 వార్డుల్లోని ప్రజలకు తాగునీరు సరఫరా అవుతుంది వార్డులకు క్రమం తప్పకుండా తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి పెట్టాం ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, వైస్ చైర్మన్ లు ఓర్సు లక్ష్మి, పాకాలపాటి కిరణ్, ఏఈ ఫణి శ్రీనివాస్, కౌన్సిల్ మరియు కోఆప్షన్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టు కారిడార్ సుందరీకరణ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : గన్నవరం ఎయిర్పోర్ట్ కారిడార్ సుందరీకరణకు చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి రామవరప్పాడు రింగు నుంచి గన్నవరం ఎయిర్ పోర్ట్ వరకు కారిడార్ నిర్మాణ పనులను కమిషనర్ గురువారం పరిశీలించారు. ప్రసాదం పాడు దగ్గర జరుగుతున్న కారిడార్ పనులను పలరిశీలించి ఫుట్ పాత్ చుట్టుపక్కల ఉన్న ప్రదేశాలు కూడా పరిశుభ్రంగా ఉండాలని పంచాయతీ వర్కర్లను ఆదేశించారు. ఆయా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, కారిడార్‌ను సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. రామవరప్పాడు రింగు నుండి నిడమానూరు జంక్షన్ వరకు 3.5 కిలోమీటర్ల మేరకు జరగాల్సిన పనులను అత్యంత సుందరంగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. నిడమానూరు జంక్షన్ వద్ద బస్ బెను మోడల్ బస్ బేగా చేయాలని, నిడమానూరు జంక్షన్ సుందరీకరణ గురించి అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ కే.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు, ఏఇ ఏఎస్ఎన్.ప్రసాద్, జిల్లా పంచాయతీ ఆఫీసర్ పాల్గొన్నారు.

అత్యవసరమైతేనే రైలు చైన్ లాగి నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రయాణికులు రైలును అత్యవసర సమయంలో మాత్రమే చైన్(ఏసిపి) లాగి నిలుపు దల చేయాలని అలా కాకుండా అకారణంగా చైన్ లాగి నిలుపుదల చేస్తే రైల్వేచట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారని అంతే కాకుండా ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్,ప్యాసింజర్ రైళ్లలో లింకే హాఫ్‌మన్ బుష్(ఎల్‌హెచ్‌బి) కోచ్‌లను ఏర్పాటు చేశామని వాటికి గతంలో కోచ్‌లకు ఉన్న అలారం చైన్ తొలగించి దాని స్థానంలో ఎమర్జెన్సీ అలారం సిగ్నలింగ్ పరికరం, అలారం చైన్ పుల్లింగ్ ఏర్పాటు చేశారు.అయితే కొంతమంది అవగాహన లేక వస్తువులు/లగేజీని మొబైల్ ఫోన్‌లు వేలాడదీస్తున్నారని దానివలన అకారణంగా అలారం చైన్ పుల్లింగ్ పరికరం (పరికరం వంటి ఎరుపు నాబ్) స్థానభ్రంశం చెందడం వల్ల తెలియకుండానే అలారం చైన్ పుల్లింగ్ (ఏసిపి)కి గురి అయ్యి రైలు నిలిచిపోతుంది.దానివలన ప్రయాణికులకు అసౌకర్యం కలగటంతో పాటు విలువైన సమయం కలుగుతంది.అంతే కాకుండా రైళ్ళ రాకపోకల సమయపాలనపై నేరుగా ప్రభావం చూపుతుంది.అత్యవసర సమయంలో మాత్రమే రైలును ఆపడానికి రైల్వేలు అలారం చైన్ సిస్టమ్‌ను రూపొందించినట్లు దయచేసి గుర్తుంచుకోవాలి. అనవసరమైన పరిస్థితుల్లో అలారం చైన్ లాగితే రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 141 ప్రకారం శిక్షార్హమైన నేరం, ఎటువంటి సహేతుకమైన,తగిన కారణం లేకుండా అలారం చైన్‌ను ఉపయోగిస్తే, అతనికి రూ.1000 జరిమానా విధించవచ్చు. ఒకోక్కసారి జరిమానాతో పాటు ఏడాది జైలు శిక్ష కుడా ఉంటుంది.విజయవాడ డివిజన్‌లో ఈ ఆర్థిక సంవత్సరంలో ఏసిపిలు 2,159, జరిగాయి,గత నెలలో అత్యధిక జరిగాయి.ప్రయాణికులు సకాలంలో రైలు ఎక్కేందుకు రైల్వే స్టేషన్‌కు చాలా ముందుగానే చేరుకోవాలి,సుదీర్ఘ రైలు ప్రయాణాల కోసం, అవాంతరాలు లేని సౌకర్యవంతమైన ప్రయాణం కోసం రిజర్వేషన్లు చేసుకుంటే ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ప్రయాణికులు రిజర్వ్ చేయని టిక్కెట్లతో రిజర్వ్ కంపార్ట్‌మెంట్లలో ప్రయాణించవద్దు అలాకాకుండా ప్రయాణిస్తే అపరాదరూసుం చెల్లించవలసి ఉంటుంది.

NRI INSTITUTE OF TECHNOLOGY

Approved by AICTE & Affiliated to JNTUK, KAKINADA
Best Industry connect Autonomous Institute with NAAC (A) & NBA
Agiripalli (M), Krishna (Dt.), A.P.,Ph : 9391878787, 9390686868

APPGECET SPOT ADMISSIONS-2023 (M.TECH)

Applications are invited for Spot Admissions to fill the vacancies. Application has to be submitted to Administrative Oficer in Administrative building on or before 04/11/2023

Admissions will be made as per the guidance of Convenor APPGECET 2023. At the time of admission, original certificates should be submitted and prescribed fee should be paid. The admission made at this institute is provisional and subjected to ratification by the Convenor, APPGECET 2023.

For Admissions Contact : 9390686868, 9391878787

Date : 02/11/2023 — Dr. R. VENKATA RAO, Chairman

DHANEKULA INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY (AUTONOMOUS)

(Approved by AICTE, Permanently Affiliated to JNTU, Kakinada)
NBA (ME, ECE, CSE & EEE) Accredited & An ISO 9001-2015 Certified
Ganguru, Vijayawada-521139. (A.P.) Ph.No. 8333924842/43, 9491017088.
website : www.diet.ac.in, EAMCET Code: DHAN

M.Tech Catagory-B & Spot Admission

Vacant seats in First year M.Tech in Environmental Engineering and CSE arising out of not-reporting candidates have to be filled up by the college as per guidelines of APSCHE.

Interested candidates are informed to report in the office by 9.00 AM on 04.11.2023 along with necessary original certificates (10th Marks & Inter Memo, B.Tech PC & CMM, TC, 10th to B.Tech Study certificates, APECET Rank Card & Hall ticket).

Date : 02-11-2023 — Sd/. Principal

CHANGE OF NAME

I, SUMMAYA FERDOS, (Old Name), D/o. MOHAMMED USMAN, D.No.9-60-44, Ganapathirao Raod, Islampet, Vijayawada, NTR District, Andhra Pradesh. Have changed my name from SUMMAYA FERDOS (Old Name), to MOHAMMED SUMAYYA FIRDOUSE (Nam Name). Hereafter my name is known as MOHAMMED SUMAYYA FIRDOUSE.

ప్రకటన

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా రంగారెడ్డి జిల్లా, కొత్తగూడ, ఎస్.ఎల్.ఎన్. టర్మినస్, వంశీరామ్ బిల్డర్స్, జ్యోతి టొటానికా-2, ఫ్లాట్ నెం.402 కాపురస్తులు మస్తాన్‌వలి షేక్ గారి కుమారుడు నసురుద్దీన్ షేక్ అయిన నా క్లయింట్ 01-11-2023వ తేదీన విజయవాడ కాపురస్తులు (లేటు) షేక్ మస్తాన్, ఎలియాస్ షేక్ మస్తాన్‌వలి గారి కుమారుడు షేక్ నూరుల్లా మరియు వీరి తల్లిగారైన షేక్ కరీమూన్ గార్ల పేర్లతో జాయింటుగా దఖలు దస్తావేజులుగా రిజిష్టరు కాబడిన డాక్యుమెంటు నెం. 13515/2023, 13516/2023రుగాగల స్థిరాస్తితో పాటుగా మరియు వార్ల యిద్దరికి హక్కు గల 1/3వ వంతు గల స్థిరాస్తులతో కలిపి కొనుగోలు చేసి, విక్రయ దస్తావేజులను వ్రాయించుకొనుటకు సిద్ధపడిన మొత్తం ఆస్తి వివరం: (దస్తావేజు నెం. 13515/2023) 1వ అయిటం: యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాఖా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ, రామలింగేశ్వరపేట, సర్వే నెం. 104/2పార్టు, టి.యస్.నెం.7, బ్లాకు నెం. 10, రెవిన్యూ వార్డు నెం. 14, పాత మున్సిపల్ వార్డు నెం. 21/4, కొత్త మున్సిపల్ వార్డు నెం. 32, అసెస్మెంటు నెం. 1073062975 మరియు నెం. 1073063070, డోర్ నెం. 20-6/7-223 మరియు 20-6/7-223బి దాఖలా మొత్తం చ.గ. 165.32లు స్థిరాస్తి నివేశన స్థలం, యిందు గల మొత్తం గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. ప్లింతేరియా చ.అ. 1401 మరియు ఫస్ట్‌ఫ్లోర్ ఏ.సి.సి. ప్లింతేరియా చ.అ. 1401ల్లు దాఖలా ఆస్తికి హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: సత్యనారాయణ గారి ఆస్తి, పడమర: షేక్ అప్పేసాహెబ్ గారి ఆస్తి, ఉత్తరం: షేక్ నసురుద్దీన్ మరియు వగైరాల ఆస్తి మరియు 2వ అయిటం: యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాఖా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ, రామలింగేశ్వరపేట, సర్వే నెం. 104/2 పార్టు, టి.యస్.నెం.7, బ్లాకు నెం.10, రెవిన్యూ వార్డు నెం. 14, పాత మున్సిపల్ వార్డు నెం.21/4, కొత్త మున్సిపల్ వార్డు నెం.32, అసెస్మెంటు నెం. 1073062975 డోర్ నెం. 20-6/7-223 దాఖలా మొత్తం చ.గ.145.0లు స్థిరాస్తి నివేశన స్థలం, యిందు గల ఎ.సి.సి. రేకుల యిల్లు ప్లింతేరియా చ.అ. 1002 ఆస్తికి హద్దులు: తూర్పు: షేక్ కరీమూన్ మరియు వగైరాల ఆస్తి, దక్షిణం: శంకర్ కాంపౌండు ఆస్తి హద్దు, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: యితరుల ఆస్తి హద్దు, అయితే నా క్లయింట్ పై స్థిరాస్తిని రిజిష్టరు చేయించుకొనుటకు సిద్ధపడి యున్నారు. అయితే ఒకవేళ ఈ స్థిరాస్తిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు మరియు క్లెయిములు వున్నయెడల ఈ తేది లగాయితు 7 రోజులు లోపుగా ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు లేక పోస్టు ద్వారా తెలియపర్చగలరు, అలాగాక ఆ తదుపరి వచ్చు ఫిర్యాదులు నా క్లయింట్‌ను ఏ విధంగాను బైండ్ చేయజాలవని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

ఇట్లు
G. SIVA PRASADA RAJU, Advocate
23-5-6, Vandanapu Vari Street,
Satyanarayanapuram, Vijayawada-520011
✆ 99480 84840

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
సిండికేట్ Syndicate

ఎస్.ఆర్. నగర్ బ్రాంచ్ : నెం.7-1-621/276 (259/3ఆర్‌టి), గ్రౌండ్ ఫ్లోర్, ఎన్ఎస్‌కె భారతీ కృష్ణ, మెయిన్ రోడ్డు, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్-500038.

ప్రకటన

దిగువవారికి, కాటూరి వెంకట మురళీ కృష్ణ, ప్రొప్రైటర్ కాటూరి ఎంటర్‌ప్రైజెస్, రుణ ఖాతా నెం.170003236523.

విషయం : రూ.25,00,000/- కొరకు మీ రుణ ఖాతా నెం.170003236523, తేది : 07.01.2022 ప్రస్తుత రుణ బకాయి మొత్తం రూ.23,22,747/-

వాహనమును తనఖా పెట్టడం ద్వారా మా బ్రాంచ్ నుండి పైన తెలిపిన వాహన రుణమును వినియోగించుకున్నారు. (10.01.2022న నమోదైన రిజిస్టర్ నెం.TS09UD3658 తో టెంపోట్రావెలర్ కార్వాన్).

మంజూరు నిబంధనల ప్రకారం రుణమును తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున రుణ ఖాతా 05.09.2023న ఎన్‌పిఏ లోకి మార్చబడినది, ఇప్పుడు రుణ సదుపాయము క్రింద బ్యాంక్‌కు మీ నుండి రావల్సిన బకాయి మొత్తం తేది : 07.10.2023 నుండి వడ్డీ మరియు ఛార్జీలు మినహాయించి రూ.2,62,760/-. మీరు ప్రభుత్వానికి సంబంధించిన చట్టబద్ధ బకాయి అనగా రోడ్డు పన్ను బకాయి మొత్తం : రూ.94,850/-ను చెల్లించుటలో మీరు విఫలమైనారని మాకు తెలిసినది. మీ ఖాతా ఎన్‌పిఏగా మారినందున మేము వాహనమును జప్తు చేసుకొని, మా కస్టడీలో భద్రముగా ఉంచినాము.

మేము ఆఖరిగా తెలియజేయడమేమనగా బకాయి మొత్తం రూ.3,57,610/- మరియు 07.10.2023 నుండి వడ్డీ మరియు తదుపరి వాయిదా మొత్తం ఏదైనా ఉంటే వాటిని మరియు జప్తు చేసుకున్న ఛార్జీలతో మొత్తాన్ని ఈ రోజునుండి 10 రోజులలోగా చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాము. విఫలమైనచో బ్యాంక్ ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా కోర్టులో సూట్ దాఖలు చేయుట మరియు జప్తు చేసుకున్న వాహనము యొక్క వేలం వంటి సదరు చర్యలు లేదా వేలమును చేపట్టుటకు ముందుకు సాగెదరు.

సం/-
సీనియర్ మేనేజర్, కెనరా బ్యాంక్, ఎస్ఆర్ నగర్ బ్రాంచ్ (2705), హైదరాబాద్

यूनियन बैंक Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచ్, నెం.249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్- 500038 (టీఎస్)
ఇ-మెయిల్ ఐడి : ubin0556009@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు

SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద

దిగువ వారికి : రుణగ్రహీత/ సహ-దరఖాస్తుదారు : 1) మిస్ వాటి మోటూరు, 2) శ్రీమతి ఎం. స్వరూప రాణి, 8-3-988/25, 25/ఏ, ఫ్లాట్ నెం.101, శ్రీనిధి అపార్ట్‌మెంట్స్, ఎస్‌బిహెచ్ కాలనీ, హైదరాబాద్- 500073. సహ-దరఖాస్తుదారు-సహిత- తనఖాదారు : 3) శ్రీ చంద్రశేఖర్ రావు, 8-3-988/25, 25/ఏ, ఫ్లాట్ నెం.101, శ్రీనిధి అపార్ట్‌మెంట్స్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్- 500073.

సర్/మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

మీలోని చిరునామాదారు నెం.1 అయినవారు మా బంజారాహిల్స్ బ్రాంచ్(ప్రస్తుతం అస్సెట్ రికవరీ బ్రాంచ్‌కి బదిలీ చేసినారు) మీరు పొందిన క్రింద తెలిపిన రుణ సదుపాయాలకు సంబంధించి బకాయిలు/ వాయిదా/ వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారు మరియు ఖాతాలు నిర్వహించుటలో సంతృప్తిగా లేనందున మరియు ఇన్‌కం రికగ్నిషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ విధానాలను అనుసరించి, ఆర్‌బిఐ సూచనలను అనుసరించి తేదీ: 01.04.2021న మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. తేది: 31.08.2023 నాటికి మీ ఖాతాలో రూ.30,93,132.33 పై (రూపాయలు ముప్పై లక్షల తొంభై మూడు వేల ఒక వంద ముప్పై రెండు మరియు పైసలు ముప్పై మూడు మాత్రమే)లను మీరు చెల్లించవలసి వున్నది.

పైన తెలిపిన ఖాతాకు సంబంధించి మీలో నెం.1 నుండి బ్యాంక్‌కు చెల్లించవల్సిన బకాయిల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

సదుపాయాల రకము	ఎన్‌పిఏ తేది అనగా 01.04.2021 నాటికి రావలసిన బకాయి మొత్తం	01.04.2021 నుండి 31.08.2023 వరకు లెక్కించిన వడ్డీతో	బ్యాంక్ ద్వారా ఖర్చు చేసిన ఛార్జీలు/ ధరలు	బకాయి మొత్తం
CVDFS 560721000006521	రూ. 24,67,076.33	రూ.6,26,056.00	0.00	రూ.30,93,132.33
బకాయి మొత్తం				రూ.30,93,132.33

బ్యాంక్ కు చెందిన బకాయి మొత్తం లేదా తిరిగి చెల్లించవలసిన బకాయిలను పొందుటకు శ్రీ చంద్రశేఖర్ రావు వారు తేది : 30 నవంబర్, 2015న డాక్యుమెంట్స్‌ను అమలుపరిచి మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూపంలో సృష్టించినారు.

తనఖా పెట్టిన స్థిరాస్తి ఈ క్రింది విధముగా ఉన్నది:

ఆంధ్రప్రదేశ్, కృష్ణ జిల్లా, విజయవాడ, గుణదల, ఫేజ్-3, జవహర్ ఆటోనగర్ వద్ద సర్వే నెం.లు : 470 మరియు 485లో 2334 చ.గ.లు లేదా 1951.2 చ.మీ.ల విస్తీర్ణంతో పాత అస్సెస్‌మెంట్ నెం.40717 మరియు 40717/1, కొత్త అస్సెస్‌మెంట్ నెం.275860 మరియు 275859తో డోర్ నెం.54-11-1/1తో ఫ్లాట్ నెం.79 యావదాస్తి. శ్రీ చంద్రశేఖర్ రావుకు చెందియుండి సెక్యూరిటీగా న్యాయబద్ధ తనఖా. సరిహద్దులు: ఉత్తరం: జ్యోతి ఇండస్ట్రీస్‌కి చెందిన ఫ్లాట్ నెం.77, దక్షిణం: ఎస్ఆర్ఎంటికి చెందిన ఫ్లాట్ నెం.81, తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పడమర: ఓరియంట్ ఏజెన్సీస్ చెందిన ఫ్లాట్ నెం.78.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం రూ.30,93,132.33 పై (రూపాయలు ముప్పై లక్షల తొంభై మూడు వేల ఒక వంద ముప్పై రెండు మరియు పైసలు ముప్పై మూడు మాత్రమే) ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా అమలు పరిచిన రుణ పత్రములలోని నియమ నిబంధనలను అనుసరించి ఒప్పంద రేటు వంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో చెల్లించవల్సిందిగా మరియు మీ రుణ బాధ్యతలను తీర్చివేయవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.

ఈ నోటీసు స్వీకరణ తర్వాత సదరు చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలపై ఎటువంటి లావాదేవీలు లేదా అమ్మకములు నిర్వహించుటకు మిమ్మల్ని నిషేధించుట/ నిరోధించడమైనది.

మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి SARFAESI లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

గమనిక : పైన తెలిపిన ఆస్తి స్వతహాగా మెస్సర్స్ బాలాజీ మిల్క్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందియుండి మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీ ఎం.చంద్రశేఖర్ రావు ఖాతా పేరున తనఖా పెట్టినారు.

తేది: 14.09.2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

13 నుంచి మూలపాడులో అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్

- ఈనెల 5న ఇంగ్లాండ్ జట్టు విజయవాడ రాక
- ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: బీసీసీఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి) ఆధ్వర్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) పర్యవేక్షణలో ఈ నెల 13 నుంచి 27వ తేదీ వరకు అండర్-9 పురుషుల అంతర్జాతీయ క్వాడ్రాంగ్యులర్ క్రికెట్ టోర్నమెంట్ మూలపాడులోని డీవీఆర్, సీపీ గ్రౌండ్లలో నిర్వహిస్తున్నట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి వెల్లడించారు. గురువారం మూలపాడులోని ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీఏ జాయింట్ సెక్రెటరీ ఎ. రాకేష్, అపెక్స్ కౌన్సిల్ మెంబర్ జితేంద్రనాథ్ శర్మతో కలిసి ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ... బంగ్లాదేశ్, ఇంగ్లాండ్ జట్లు, మన దేశం తరపున ఇండియా-ఎ, ఇండియా- బి జట్లుగా పాల్గొంటాయి. మొత్తం నాలుగు జట్లు టోర్నమెంట్ లో పాల్గొంటాయని తెలిపారు. ఈ నెల 5న ఇంగ్లాండ్ జట్టు విజయవాడకు వచ్చి మూలపాడులో నాలుగు రోజుల పాటు ప్రాక్టీస్ చేయనుంది. బంగ్లాదేశ్ జట్టు 10వ తేదీన విజయవాడకు చేరుకుంటుంది. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టోర్నమెంట్ పోటీలను విజయవంతంగా నిర్వహించేందు కు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటు న్నాము. అదేవిధంగా వైజాగ్ లోని డా. వైయస్సార్ ఏసీఏ - విడి సీఎ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 23న ఇండియా - ఆస్ట్రేలియా టీ - 20 ఇంటర్నేషనల్ మ్యాచ్ నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ఆల్ఫా 7సి కెమెరాలను ప్రకటించిన సోనీ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : తమ ఆల్ఫా 7సి సిరీస్ కు రెండు నూతన జోడింపులను అందించినట్లు సోనీ ఇండియా ప్రకటించింది. కాంపాక్ట్ ఫుల్ ఫ్రేమ్ ఇంటర్ చేంజ్ లెన్స్ కెమెరాల ఆల్ఫా 7సి 2, ఆల్ఫా 7సిఆర్ లను తీసుకొచ్చింది. ఈ నూతన మోడళ్లలో కాంపాక్ట్ సైజ్, అధిక మొబిలిటీ, మెరుగైన సబ్జెక్ట్ రికగ్నిషన్ ఏఎఫ్ పనితీరుతో, అంతర్నిర్మిత ఏఐ ప్రాసెసింగ్ యూనిట్, అధునాతన వీడియో పనితీరు, ఆపరేబిలిటీ, కనెక్టివిటీ తదితర ప్రత్యేకతలున్నాయి. ఇవి సోనీ సెంటర్లు, ఆల్ఫా ఫ్లాగ్ షిప్ స్టోర్లు, సోనీ డీలర్లు, ఈ-కామర్స్ వెబ్ సైట్లు, ప్రధాన ఎలక్ట్రానిక్ స్టోర్లలో లభిస్తాయి.

వలస కూలీల పిల్లలకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-హనుమాన్ జంక్షన్ : మమతల పందిరి సేవా సమితి తన 86వ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం హనుమాన్ జంక్షన్ రైల్వే స్టేషన్ దగ్గర వున్న వలస కూలీల కుటుంబాలు వారి పిల్లలు 80 మందికి సమితి ప్రెసిడెంట్ లంక రమేష్ ఆధ్వర్యంలో బట్టలు అందించారు. ఈ సందర్భంగా సమితి కార్యదర్శి పునుకొల్లు తేజ మాట్లాడుతూ మమతల పందిరి సభ్యులు ఎక్కడ ఉంటే అక్కడ దేశ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు శ్రీకారం చూడుతున్నట్లు చెప్పారు. దానిలో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో వున్న ఈ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వి.సంగీత, శ్రీదేవి,బ్రహ్మానందం ఆధ్వర్యంలో దసరా పండుగ రోజు మున్సిపల్ కార్మికులకు పసుపు కుంకుమతో చీరలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సాంబశివ రాయల్, కంపసాటి కొండ, మత్తి రామారావు, బొచ్చా శేఖర్ తదితరులు పాల్గున్నారు.

పాఠశాలలకు వంట పాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-వీరులపాడు: ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ పాఠశాలల ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చే దిశగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని వీరులపాడు మండలం ఎంపీపీ కోటేరు లక్ష్మి అన్నారు. వీరుపాడు గ్రామంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ప్రభుత్వం సరఫరా చేసిన బాత్రూం క్లీనర్స్ , డస్ట్ బిన్ లు, బకెట్స్,మగ్గులు మరియు మధ్యాహ్న భోజన పథకానికి వంట పాత్రలను స్కూల్ ప్రధానోపాధ్యాయులకు ఎంపీపీ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కెన్నడి మరియు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్కూటీని ఢీకొన్న కారు-ఇద్దరికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలోని కీసర గ్రామం వద్ద బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా వారిలో ఒకరికి సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. పోలీసు వారు తెలిపిన సమాచారం ప్రకారం కీసర గ్రామం నుండి కంచికచర్ల స్కూటీపై వస్తున్న దేవి రెడ్డి నాగరాజు, దేవి రెడ్డి పవన్ సాయి లను వెనక నుండి కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వారిని కేసర టోల్ ప్లాజా అంబులెన్స్ లో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. వారిలో దేవి రెడ్డి పవన్ సాయి కు బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయిందని హాస్పిటల్ ఆపరేషన్ జరిగినట్లు తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీసులు ప్రమాదానికి కారణమైన కారును, కారు డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

ఓటమి జాబితాలో అవకతవకలు: మాజీ ఎమ్మెల్యే సౌమ్య

విశాలాంధ్ర-వీరులపాడు: మళ్లీ రాష్ట్రం బాగుపడాలన్న,ప్రజలు బతకాలన్నా తెలుగుదేశం - జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావాలని నందిగామ నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు సౌమ్య అన్నారు.వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్,యూనిట్ ఇన్చార్జిలు మరియు బూత్ లెవెల్ ఏజెంట్లు, తెదేపా నేతలతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఓటర్ జాబితాలో అవకతవకలు ఉన్నాయని, ఈ విషయంలో కొంతమంది అధికారులు తప్పుడు పనులకు పాల్పడ్డారని, ఎన్నికల కమిషన్ తలుపు తడతాం తప్పు చేసిన అధికారులు తప్పక సస్పెండ్ అవుతారని హెచ్చరించారు. రాష్ట్ర మొత్తం ఒకే నినాదం మారు మోగుతుందని "సైకో పోవాలి సైకిల్ రావాలి" అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కొంద్రగుంట శ్రీనివాస్ కుమార్, చిదిరాల భారత రెడ్డి, గురజాల అజయ్ కుమార్, కాపా రాంబాబు, నిమ్మల రాజేంద్ర, తమ్మిశెట్టి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో టీ-చాయ్ ప్రభుత్వం-పురోగతి లేకుండా తిరోగమనంలో ప్రయణిస్తుంది

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం పురోగతి అనేది లేకుండా తిరోగమనంలో ప్రయణిస్తూ సర్వనాశనం చేస్తుందని ఇది కేవలం టీ-చాయ్ ప్రభుత్వంగా ప్రజలకు తత్కాలిక అర్థిక ప్రయోజనాలు కల్పిస్తూ మోసం చేస్తూందని ఇటువంటి ప్రభుత్వం మరలా రాష్ట్రంలో రాకుండా ఉండటానికి పెన్షనర్లు,యువత,ఉద్యోగస్తులను కలుపుకుని రాష్ట్రంలో నూతనంగా ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ఏర్పాటు చేస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.సుబ్బారాయన్ తెలిపారు.గురువారం గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ఒక రాజకీయ వేదిక ఉండాలనే ఆలోచనతో పెన్షనర్స్ పార్టీ పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం మా పట్ల పూర్తిగా నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తోంది పెన్షనర్ల ప్రయోజనాలను కాల రాస్తుందన్నారు. మా మెడికల్ బిల్లులు,సకాలంలో పెన్షన్‌లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుంది, ఉద్యోగులను, పెన్షనర్లను పట్టించుకోరు, రైతులను పట్టించుకోరు, అఖరుకు నిరుద్యోగులను తయారు చేసే కర్మాగారాలుగా కళాశాలలు తయారయ్యాయి అన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాలు లేక పక్క రాష్టాలకు వలసలు వెళ్ళుతున్నారు ఇది రాష్టానికి మంచిది కాదన్నారు. అలాగే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క తీవ్రమైన వరాషభా పరిస్థితుల్లో క్రాఫ్‌హాలిడె ప్రకటించి పక్క రాష్టాలలో కులీలుగా పని చేయటానికి వెళ్ళుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు 3 లక్షలకు పైగా ఖాళీ పోస్టులు ఉన్నాయి వాటిని భర్తీ చేయడం లేదు,రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టరు ఉన్నఆటిని తరిమి వేస్తారన్నారు.అసలు ప్రభుత్వం ఎం చేస్తోందని ప్రశ్నించారు. ఉపాధ్యాయులను సారా దుకాణాల్లో పని చేసే వారిలా మార్తి వేశారు.ఎవరైనా సమస్యలను చెప్పుకోవడానికి ముఖ్యమంత్రి అందుబాటులో ఉండరు అని విషయాలకు మధ్యవర్తిగా ఉన్నవ్యక్తికి చెప్పుకోవాల్సిన దౌర్భాగ్య స్తితి రాష్టంలో ఉందన్నారు.పెన్షనర్ల దూరదృష్టం ఐ ఆర్ పేరిట జీతాల్లో కోత పెట్టింది,రిటైర్ అయిన వాళ్లకు క్వాంటమ్ పెన్షన్ లో కోత పెట్టింది తమ జీవితంలో వైకాపా లాంటి దుర్మార్గ ప్రభుత్వాన్ని ఇప్పటివరకు చూడలేదన్నారు.పోలవరం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య చేసి రాష్టానికి తీరని ద్రోహం చేసిందన్నారు.గత ప్రభుత్వం 75 శాతం పూర్తి చేస్తే మిగిలిన దానిని ఇంతవరకు పూర్తి చేయకుండా ఉండటంవలన నిర్మాణవ్యయం పెరిగిపోయ్యిందన్నారు.అందరికి అందుబాటులో ఉండే రాజధాని అమరావతి దానిని కొనసాగించాలన్నారు.రాజధానిగా అమరావతి కొనసాగాలి,మీరు చెప్పే మాటలు నమ్మే స్థితిలో ఉద్యోగులు పెన్షనర్లు లేరు మా సత్తా ఏంటో రాబోయే ఎన్నికల్లో చూపిస్తాం అన్నారు.డిసెంబర్ 2న విజయవాడలో అవిర్భావ సభ నిర్వహించి అందులో తమ విధానాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు.రాబోయే ఎన్నికల్లో అన్ని అర్బన్ ప్రాంతాల్లో తాము పోటీ చేస్తామని మిగిలిన వాటిల్లో తమ ప్రయోజనాలు కాపాడే పార్టీకి మద్దతు పలుకుతామన్నారు.మేధావుల మౌనం ఈ రాష్టానికి మంచిది కాదు, మాట్లాడదండి మీకు అండగా పెన్షనర్స్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీఏపిఎన్జీవో అధ్యక్షులు జి.పూర్ణచంద్రరావు,ఉపాధ్యక్షులు ఎస్.మునియ్య, జి.రామస్వామి, కార్యదర్శి పి.రాజేంద్రప్రసాద్, బి.సత్యనారాయణ, కోశాధికారి టి.నాగబూషణం,తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ మండలంలోని అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి ఆధ్వర్యంలో గురువారం జగ్గయ్యపేట మండలం ముత్యాల శ్రీ కోటిలింగాల క్షేత్రం ఈవో శిరీష పర్యవేక్షణలో హుండీ కానుకల లెక్కింపు నిర్వహించారు, 108 రోజులకు భక్తులు అమ్మవారికి సమర్పించిన కానుకల ద్వారా 12,31,656-00 రూపాయల ఆదాయం వచ్చిందని సత్యమ అమ్మవారి ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య తెలిపారు, హుండీకానుకల లెక్కింపులో ఆలయ కమిటీ చైర్మన్ అలోకం శ్రీనివాసరావు ధర్మకర్తల మండల సభ్యులు, ఆలయ ఏవో బొగ్గవరపు రవీంద్ర, గ్రామ విఆర్ఓ అప్పారావు, కానిస్టేబుల్ గోపాల్,గ్రామ నాయకుడు అయిలపోగు రాంబాబు పలు దేవాలయాల అర్చక స్వాములు పరిటాల శ్రీ దుర్గా శివ సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

6 నుండి చిన్న జీయర్ స్వామి వారి తిరు నక్షత్ర వేడుకలు - అహోబిల రామానుజ జీయర్ స్వామి

విశాలాంధ్ర-గుడివాడ : త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి తిరు నక్షత్ర పర్వదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక జగన్నాథపురంలో వేంచేసియున్న శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అహోబిల రామానుజ జీయర్ స్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య దేవస్థాన ఈవో షణ్ముగం నటరాజన్ దేవస్థాన సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి 12వ తేదీ వరకు కృష్ణానది తీరాన కొలువై ఉన్న సీతానగరం విజయకిలాద్రిలో జరిగే జీయర్ స్వామి వారి తిరు నక్షత్ర పర్వదిన వేడుకల్లో భక్తులు భాగస్వామ్యులు కావాలని అహోబిల స్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, భక్తి నివేదన ఎడిటర్ అద్దంకి శ్రీనివాసరావు, వేద పండితులు వేదాంతం అప్పలాచారి మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న భవనాలు ఎస్ఈ పరిశీలన

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలోని నిర్మాణంలో వున్న సచివాలయాలు ఆర్బికె, వెల్నెస్ సెంటర్ లను పంచాయతీ రాజ్ ఎస్.ఇ. విజయ కుమారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వీరంకి, పమిడిముక్కల, తాడంకి లలో సదరు భవనాల నిర్మాణాలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.ఇసుక సిమెంట్ కొరత లేకుండా చూడాలని సిబ్బంది ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఇ.శ్రీనివాసరావు ఎ.ఇ. శరాబంది రాజు తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పెడన : మీకు మేమున్నాం అంటూ పెడన మండలంలో ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులు మరియు ఇటీవల బదిలీల్లో పెడనలో పనిచేసే ట్రాన్సర్ అయిన ఉపాధ్యాయులు సైతం ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు సమగ్ర శిక్ష (యస్. యస్. ఏ) పరిధిలో పెడన మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు. అసలే అరకొర జీతాలతో పని చేసే వీరికి సరిగ్గా జీతాలు అందక బాధపడుతున్నారు. ఇందులో భాగంగా కొంత మంది ఉపాధ్యాయ నాయకులు దాదాపు ఉపాధ్యాయ,ఉపాధ్యాయుని లు సమకూర్చిన రూ.1,00,000 నగదును సేకరించి సమగ్ర శిక్షలో పనిచేస్తున్న 6 గురు సి ఆర్ పి లకు o1 డేటా ఎంట్రీ ఆపరేటర్o1 మిస్ కోఆర్డినేటర్ o1 మెసెంజర్ మొత్తం తొమ్మిది మంది సభ్యులకు సమానంగా పంచారు. చిరు ఉద్యోగులపై ఉపాధ్యాయులు చేసిన ఈ దాతృత్వానికి సమగ్ర శిక్ష సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. ఎ. ఉమా మహేశ్వర రావు, ఎండి పాషా, ఏ ఆర్ అస్లాం, టీ. నాగేశ్వరరావు, పి. పాపయ్య, కె. రంగనాథ్, బి. వెంకయ్య, కె ఎల్ యస్ కుమార్, ఎ. సుధాకర్, సిహెచ్ శ్రీనివాసరావు, ఎ. రామకృష్ణ, ఆర్. సత్యనారాయణ, మురారి శ్రీనివాసరావు, పింజల షణ్ముఖరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలలో బ్లడ్ గ్రూప్ శాంప్లింగ్ శిబిరం

విశాలాంధ్ర-గుడివాడ : గురువారం స్థానిక వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆంధ్ర హాస్పిటల్ (విజయవాడ) సౌజన్యంతో నిర్వహించిన బ్లడ్ గ్రూప్ శాంప్లింగ్ శిబిరాన్ని గురువారం కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య ప్రారంభించారు. ఈ క్యాంపులో 450 మంది విద్యార్థులకి బ్లడ్ శాంప్లింగ్ సేకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.హెచ్.వి.ప్రసాదరావు పర్యవేక్షణలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.దిలీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరంలో కళాశాల డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, ఆంధ్ర హాస్పిటల్ స్టాఫ్ టెక్నీషియన్స్ మోపాడ సంతోష్, పుట్టి స్వాతి మరియు వెంకట సాయి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం నియోజకవర్గం గన్నవరం మండలలో మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆల్లపురం గ్రామంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మొదలుపెట్టి మన భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ద్వారా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నగన్నవరం నియోకవర్గ టీడీపీ ఇంఛార్జి యార్లగడ్డ వెంకట్రావు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ మేరకు స్థానికంగా గురువారం నాడు మండలంలో పర్యటిస్తూ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు ప్రారంభమయ్యాయని, కరెంట్ కోతలు లేని చోటు లేదని,కరెంట్ ఛార్జీలు ఎనిమిది,తొమ్మిది సార్లు ఆర్టిసి ఛార్జీలు మూడుసార్లు పెంచారన్నారు,ఇంటి పన్ను,చెత్త పన్ను,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచి మోయలేని భారాలు మోపుతోందని ఏపీలో బ్లేడ్ బ్యాచ్,గంజాయి బ్యాచ్‌ల ఆగడాలు పెరిగిపోయాయని,ఇవన్నీ సరిదిద్దేందుకు బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ పేరుతో ముందుకు వెళు తున్నామని,ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని,నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని,ధరల పెరుగుదల తదితర అంశాలను ప్రజలకు వివరిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫేస్టోలోని అంశాలపై ప్రజల్లో చైతన్యం చేసేందుకు కృషి చేస్తామని,రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని, మరల వచ్చే మేనిఫెస్టో తో జగన్ ప్రభుత్వం బంగాళాఖాతంలో కలిసిపోతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడపాటి రవి, తంగిరాల శ్రీను,గ్రామ అధ్యక్షులు మన్నే శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి మళ్ళవల్లి నరసింహారావు, చిక్కవరపు నాగమణి, గొంధి బోసు,బడుగు గోపి, చిమట శ్రీహరి, నక్కా కోటేశ్వరరావు బడుగు శ్రీ రాములు, కొసరాజు వెంకటేశ్వరావు ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుపతమ్మను దర్శించుకున్న సామినేని దంపతులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి ని జగ్గయ్యపేట శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్త సామినేని ఉదయభాను వారి సతీమణి విమల భాను.జన్మదినం సందర్భంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి పొంగళ్ళు చేసి సతీ సమేతంగా ప్రత్యేక పూజలు చేసినారు. వారికి ఆలయ కార్యనిర్వహణ అధికారి మరియు డిప్యూటీ కలెక్టర్.కె రమేష్ నాయుడు సూచనల మేరకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి విశేష పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు.